

3 లో

విద్యార్థుల మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




4 లో

ఎమ్మెల్యే మాగంటి అంత్యక్రియలకు ఎంపీ వద్దిరాజు హాజరు


Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :157 | సోమవారం 09 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


# మంచి స్నేహితుడిని కోల్పోయాను





● మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ● మదన్ లాల్ మరణం గిరిజనులకు తీరని లోటు...ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ● మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు జన నీరాజనం ● స్వగ్రామం ఈర్లపుడిలో మదన్ లాల్ చిత్రపటానికి ప్రముఖుల ఘన నివాళులు ● రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన మదన్ లాల్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ● మదన్ లాల్ మరణం గిరిజన సమాజానికి తీరని లోటు ● రాజకీయాలకతీతంగా వైరా మాజీ ఎమ్మెల్యే కు జన నీరాజనం ● మదన్ లాల్ సతీమణి మంజుల, తనయుడు మృగేందర్ లాల్ కు పలువురి ఓదార్పు ● మదన్ లాల్ కుటుంబ సభ్యులకు ప్రముఖుల పరామర్శ

**ఖమ్మం బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్):** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మరణంతో తాము ఒక మంచి స్నేహితుడిని, గిరిజనుల పట్ల ఒక విజన్ ఉన్న నాయకుని కోల్పోయామని కొత్తగూడెం, ఇల్లందు శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య అన్నారు.ప్రజా నాయకుడు, పేద ప్రజల ఆశాజ్యోతి, దళిత, గిరిజన, మైనారిటీ, వెనుకబడిన వర్గాల ఆత్మబంధువు, వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి భానోత్ మదన్ లాల్ కు జిల్లా, రాష్ట్ర ప్రముఖులు ఘనంగా నివాళు లర్పించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ సంస్మరణ సభ ఆయన స్వగ్రామం ఈర్లపూడిలో వేలాదిమంది వివిధ రకాల సామాజిక, రాజకీయ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల అశ్రునయాల నడుమ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం, ల్లందు ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాగం హేమంత రావు, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, డి సి సిబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులు హాజరై మదన్ లాల్ చిత్రపటానికి ఘనంగా కన్నీటి నివాళులర్పించారు.



ఘనంగా నివాళులర్పించారు. అనేకమంది మదన్ లాల్ చిత్రపటం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా, నియోజకవర్గ ఇన్చార్జిగా, మదన్ లాల్ చేసిన సేవలు కలకాలం ప్రజలకు నిలిచిపోతాయని వారు అన్నారు. ముఖ్యంగా దళిత, గిరిజన వర్గాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని వారు తెలిపారు. మదన్ లాల్ గారి మరణం అణగారిన వర్గాలకు తీరనిలోటని పలువురు ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం విలువైన రాజకీయాలకు కట్టుబడి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించిన మదన్ లాల్ నేటి రాజకీయ నాయకులకు ఒక మార్గదర్శి అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి తో పాటు, రాష్ట్రం, జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి మదన్ లాల్ అనేక విధాలుగా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన మదన్ లాల్ అభిమానులు, వివిధ సామాజిక, రాజకీయ ప్రముఖులు**

దళిత, గిరిజన, మైనారిటీ, వెనుకబడిన వర్గాల ఆత్మబంధువు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ దశదినకర్మ సందర్భంగా ఆదివారం ఆయన స్వగ్రామం ఈర్లపూడి గ్రామంలో వేలాది మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలు కన్నీటి నివాళులు అర్పించారు. మదన్ లాల్ స్వగ్రామం ఈర్లపూడిలో ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలు చల్లి





**మదన్ లాల్ కుటుంబ సభ్యులకు ప్రముఖుల ఓదార్పు..**

ఆదివారం ఈర్లపుడిలో జరిగిన మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంస్మరణ సభ(దశదిన కర్మ) కు హాజరైన పలువురు ప్రముఖులు మదన్ లాల్ సతీమణి మంజుల, ఆయన కుమారుడు బానోత్ మృగేందర్ లాల్(ఐఏఎస్), ఆయన సతీమణి శ్వేత సుమన్(ఐఏఎస్), మన కుమార్తె మనీషా లక్ష్మి, అల్లుడు అశోక్ నాయక్, బావలు, అక్కలు, చెల్లెళ్లు సోమ్లా నాయక్, కాంతి భాయి, భావ సింగ్ జమునబాయి, ప్రతాప్ సింగ్ కరుణా బాయి, ఆయన అన్నయ్యలు బానోత్ రామకోటి అనసూయ, బానోత్ సుందర్ లాల్ శైలజ, తమ్ముళ్ళు, మరదలు మంజుల, మంగీలాల్ సుజాత, మోతిలాల్ ప్రమీల, మణిలాల్ భార్గవి, తదితరులకు పలువురు తమ సంతాపం తెలియజేశారు

**శాసనసభలో గిరిజనుల హక్కుల కోసం గళం విప్పిన గొప్ప నాయకుడు...**

శాసనసభలో గిరిజనుల హక్కుల కోసం అనేక సందర్భాల్లో తన గళం విప్పి గిరిజన బిడ్డలకు కావలసిన హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించారని పలువురు గిరిజన సంఘాల నాయకులు గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా వైరా నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం బానోత్ మదన్ లాల్ గారు మాత్రమేనని అన్నారు. ఆయన మరణంతో ఖమ్మం జిల్లాతో పాటు వైరా నియోజకవర్గం ఒక గొప్ప మనసున్న నాయకుడిని కోల్పోయిందని కొనియాడారు. మదన్ లాల్ సేవలను రాజకీయ నాయకులు, ఉద్యోగులు గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. భౌతికంగా మదన్ లాల్ లేకపోయినప్పటికీ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఆయన ప్రజల కోసం చేసిన సంక్షేమం ముఖ్యంగా వైరాభివృద్ధికి చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు నిత్యం ప్రజలకు ఆయనను గుర్తు చేస్తూనే ఉంటాయని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తో పాటు వివిధ జిల్లాలకు చెందిన దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాలకు చెందిన రాజకీయ, సామాజిక, ప్రముఖులు మదన్ లాల్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మదన్ సింగ్, డాక్టర్ దేవేందర్, ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు భానోత్ భద్రునాయక్, రఘునాథ పాలెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరూ నాయక్, ఎల్ హెచ్ పీ ఎస్ నాయకులు కేశవ నాయక్, ఫ్రీలాన్స్ జర్నలిస్టు వనం నాగయ్య(కెరటం న్యూస్), తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి చేప ప్రసాదం పంపిణీలో విషాదం..



**హైదరాబాద్,08 జూన్ ( కెరటం న్యూస్) :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న చేప ప్రసాదం పంపిణీలో తీవ్ర విషాదం నెలకొంది. క్యూలైన్‌లో నిలబడిన 77 ఏళ్ల సత్యనారాయణ అనే వృద్ధుడు గుండెపోటుతో మరణించారు. ఈ ఘటన వేడుకలో విషాద ఛాయలు నింపింది. శ్వాస సంబంధిత రుగ్మతలకు ప్రసిద్ధి చెందిన ఈ ప్రసాదం కోసం లక్షలాది మంది భక్తులు వస్తారు. నిర్వాహకులు 42 క్యూలైన్లు, సీసీటీవీ పర్యవేక్షణ, వెయ్యి మంది పోలీసులతో భద్రత కల్పించారు.

## రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షం..

### ఈ మూడు రోజులు జాగ్రత్త..

### పిడుగులు పడే ఛాన్స్

**హైదరాబాద్,జూన్08(కెరటం న్యూస్):** ఈ ఏడాది మన దేశ వాతావరణంలో వింత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు చాలా ముందుగానే వచ్చాయి. ప్రజెంట్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. రైతులు కూడా వ్యవసాయ పనుల్లో బిజీబిజీ అయిపోయారు. పలు జిల్లాల్లో వారం రోజుల క్రితమే పత్తిగింజలు పెట్టడం పూర్తి చేశారు.

2 లో

## మందుబాబులకు శుభవార్త..

### తగ్గనున్న బీరు, మద్యం ధరలు..!



**హైదరాబాద్,08జూన్( కెరటం న్యూస్ ) :** తెలంగాణలో మద్యం ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉంది. TGBCL నోటిఫికేషన్‌కు అనూహ్యంగా 92 కంపెనీలు, 604 కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టడానికి ఆసక్తి చూపాయి. ఇందులో భారతీయ, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ పరిణామం మార్కెట్లో పోటీని పెంచుతుందని, ధరలు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు.

2 లో

# బీజేపీలో స్కూల్, చంద్రబాబు దగ్గర కాలేజీ.. రాహుల్ గాంధీ వద్ద ఉద్యోగం చేస్తున్నా : సీఎం రేవంత్‌రెడ్డి

ఈ వ్యాఖ్యలు ఆయన రాజకీయ జీవితంలో నేర్చుకున్న పాఠాలు, వ్యక్తిగత సంబంధాల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తాయి.

**మోదీ, చంద్రబాబు, రాహుల్: రాజకీయ పాఠశాలలు**



న్యూస్ డెస్క్,08 జూన్ (కెరటం న్యూస్ ): హైదరాబాద్‌లో బండారు దత్తాత్రేయ ఆత్మకథ ఆవిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మోదీ దగ్గర స్కూలింగ్, చంద్రబాబు వద్ద కాలేజీ, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని తన రాజకీయ ప్రస్థానాన్ని సరదాగా వివరించారు. రాజకీయాలకు అతీతంగా అందరితో వ్యక్తిగత సంబంధాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి, భవిష్యత్తులో రాజకీయ పార్టీల సహకారంతో తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక పుస్తకావిష్కరణ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ ఆత్మకథ ఆవిష్కరణ సందర్భంగా ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని, వివిధ నాయకులతో తనకున్న అనుబంధాన్ని సరదాగా వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తన రాజకీయ ప్రస్థానాన్ని మూడు దశలుగా విభజించి వివరించారు. "గతంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు, బీజేపీలో తనకు స్కూలింగ్ జరిగిందని చెప్పాను" అని అన్నారు. ఇది ఆయన బీజేపీతో గతంలో ఉన్న సంబంధాన్ని, అక్కడి నుంచి నేర్చుకున్న అనుభవాలను సూచిస్తుంది. ఆ తర్వాత, "టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దగ్గర తాను కాలేజీ చదివానని" చెప్పారు. అంటే, తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు శిష్యరికంలో తాను రాజకీయంగా మరింత పదునుదేలారని, వ్యూహాలు, పాలనాంశాలను నేర్చుకున్నానని పరోక్షంగా తెలియజేశారు. చివరగా, తన ప్రస్తుత రాజకీయ స్థితిని వివరిస్తూ, "ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. ఈ మాటలు ఆయన కాంగ్రెస్ పార్టీలో తన బాధ్యతను, అధిష్టానం పట్ల తన నిబద్ధతను సూచిస్తాయి. ఒక రాజకీయ నాయకుడిగా వివిధ దశల్లో, వివిధ పార్టీలలో, విభిన్న నాయకుల వద్ద పొందిన అనుభవాలను సరళంగా.. హాస్యభరితంగా వివరించడం ఆయన ప్రత్యేకత. **రాజకీయాలకు అతీతంగా వ్యక్తిగత సంబంధాలు**సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో వ్యక్తిగత సంబంధాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "వ్యక్తిగతంగా నాయకులందరితో సన్నిహిత సంబంధాలున్నాయి" అని పేర్కొన్నారు. ఇది ఆయన రాజకీయాల్లో ఉన్నప్పటికీ, పార్టీలకు అతీతంగా అందరితో మంచి సంబంధాలు కొనసాగించే తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. బండారు దత్తాత్రేయ వంటి సీనియర్ నాయకులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, రాజకీయ విభేదాలు వ్యక్తిగత సంబంధాలకు అడ్డు కారాదని పరోక్షంగా సూచించారు.ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి తన రాజకీయ ప్రస్థానంలో నేర్చుకున్న పాఠాలు, వాటిని తన పాలనలో ఎలా వినియోగిస్తారనే దానిపై స్పష్టతనిస్తాయి. వేర్వేరు రాజకీయ నేపథ్యాలు, సిద్ధాంతాలు ఉన్నప్పటికీ, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేయాలనే తన నిబద్ధతను ఆయన ఈ వ్యాఖ్యల ద్వారా తెలియజేశారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ నాయకుల్లో వ్యక్తిగత గౌరవం, సాన్నిహిత్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తాయి. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల సహకారంతోనే తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించగలమనే ఆశను కల్పిస్తాయి.

# మందుబాబులకు శుభవార్త..

## తగ్గనున్న బీరు, మద్యం ధరలు..!

మొదటి పేజీ తరువాయి

బీర్ సరఫరా సమస్యలు, UBL బకాయిలు వంటివి గతంలో కొరతకు దారితీశాయి. అయితే ప్రభుత్వ చర్చలతో సరఫరా తిరిగి ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పారదర్శక విధానాలను అనుసరిస్తూ, ధరల సవరణ, నాణ్యతపై దృష్టి సారించింది.

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ప్రియులకు శుభవార్త. త్వరలోనే మద్యం ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు, ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్రంలో మద్యం మార్కెట్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా.. తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (TGBCL) నూతన మద్యం బ్రాండ్ల ప్రవేశానికి గత ఫిబ్రవరిలో జారీ చేసిన నోటిఫికేషన్‌కు అసాధారణ స్పందన లభించింది. ఈ పరిణామం మార్కెట్‌లో పోటీని గణనీయంగా పెంచుతుందని, ఫలితంగా బీరు, మద్యం ధరలు తగ్గుతాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



**నూతన బ్రాండ్లకు అద్భుత స్పందన..**

TGBCLఆహ్వానించిన దరఖాస్తులకు అనూహ్యమైన స్పందన లభించడం రాష్ట్ర మద్యం రంగంలో నూతన అధ్యాయానికి సంకేతం. మొత్తం 92 కంపెనీలు 604 కొత్త బ్రాండ్లను తెలంగాణ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టేందుకు ఉత్సాహం చూపాయి. వీటిలో 331 భారతీయ మద్యం బ్రాండ్లు కాగా, 273 విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ విస్తృత శ్రేణి ఎంపికలు వినియోగదారులకు అనేక ప్రయోజనాలను చేకూరుస్తాయి. కొత్తగా 47 కంపెనీలు 386 బ్రాండ్లను ప్రతిపాదించగా, ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న 45 సరఫరా కంపెనీలు మరో 218 బ్రాండ్లను ప్రవేశపెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 51 కంపెనీలు 1,031 రకాల మద్యాన్ని TGBCLకి సరఫరా చేస్తున్నాయి. ఈ కొత్త బ్రాండ్ల రాకతో వినియోగదారులకు మరిన్ని ఎంపికలు అందుబాటులోకి వస్తాయి.

# తెలంగాణ మంత్రివర్గ విస్తరణ

## నూతన మంత్రులకు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం

### బుజ్జగింపుల పర్వం ప్రారంభం



**న్యూస్ డెస్క్,08 జూన్ (కెరటం న్యూస్ ):** ఈసారి మంత్రివర్గంలో సామాజిక న్యాయం పాటించేందుకు ప్రయత్నించారు. మక్తల్ నుంచి బీసీ నేత వాకిటి శ్రీహరి, చెన్నూరు నియోజకవర్గం నుంచి ఎస్సీ వర్గానికి చెందిన గడ్డం వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు మంత్రిపదవులు లభించాయి. వీరికి మంత్రి హోదా కల్పిస్తూ అధికారికంగా బాధ్యతలు అప్పగించారు.

### కాంగ్రెస్ అభివృద్ధి దిశగా

**: శ్రీహరి, లక్ష్మణ్ స్పందన**

ప్రశ్నోద్ధరమైన బాధ్యతలు చేపట్టిన తర్వాత మంత్రులు మీడియాతో మాట్లాడారు. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, NSUI నుంచి ప్రారంభమైన నా రాజకీయ ప్రయాణం ఈ రోజు రాష్ట్ర మంత్రిగా కొనసాగడం గర్వకారణం. మాదిగ వర్గానికి న్యాయం జరగాలని కోరుకుంటున్నాం. ఈ బాధ్యతకు నన్ను ఎంపిక చేయడం ఆ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబాటును సూచిస్తుంది" అని అన్నారు.

లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజలకు సేవే నా లక్ష్యం. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా" అని తెలిపారు.ఇదిలా ఉండగా, మంత్రివర్గ విస్తరణలో అనేక ఆశావహుల నిరాశకి గురయ్యారు. ముఖ్యంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి మంత్రిపదవి రాకపోవడం ఆయనలో అసంతృప్తిని కలిగించింది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేమ నరేందర్ రెడ్డి కలిసి ఆయనను శాంతిపరిచే ప్రయత్నాలు ప్రారంభించారు.

### మల్‌రెడ్డి అసంతృప్తి ఢిల్లీకి లేఖ

ఇక రంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి కూడా మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి లేఖ రాసిన ఆయన, అన్యాయంగా తనను పక్కన పెట్టారని ఆరోపించారు.

# నాంపల్లి చేప ప్రసాదం పంపిణీలో విషాదం.. పాపం ఇలా జరిగిందేంటి..



**హైదరాబాద్,08 జూన్ ( కెరటం న్యూస్) :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న చేప ప్రసాదం పంపిణీలో తీవ్ర విషాదం నెలకొంది. క్యూలైన్‌లో నిలబడిన 77 ఏళ్ల సత్యనారాయణ అనే వృద్ధుడు గుండెపోటుతో మరణించారు. ఈ ఘటన వేడుకలో విషాద ఛాయలు నింపింది. శ్వాస సంబంధిత రుగ్మతలకు ప్రసిద్ధి చెందిన ఈ ప్రసాదం కోసం లక్షలాది మంది భక్తులు వస్తారు. నిర్వాహకులు 42 క్యూలైన్లు, సీసీటీవీ పర్యవేక్షణ, వెయ్యి మంది పోలీసులతో భద్రత కల్పించారు. అధికారులు ఇక్కడకు వచ్చే వారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ మహానగరం ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలకు ఉపశమనం కోసం ఇచ్చే చేప ప్రసాదం పంపిణీకి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సిద్ధమవుతున్న తరుణంలోనే... ఒక తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చేప ప్రసాదం స్వీకరించడానికి అశేష జనవాహిని మధ్య క్యూలైన్‌లో నిలబడిన ఒక వృద్ధుడు ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన పంపిణీ ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నింపింది. అతని మృతితో.. లక్షలాది భక్తులు తరలివచ్చే ఇలాంటి భారీ ఆధ్యాత్మిక వేడుకల్లో వృద్ధులు, వికలాంగులు, పిల్లలు, మహిళల భద్రత ఎంత కీలకమో మరోసారి స్పష్టమైంది.

### గుండెపోటుతో కన్నుమూత..

ఈ దురదృష్టకర సంఘటనలో మరణించిన వృద్ధుడు మెదక్ జిల్లాకు చెందిన 'సత్యనారాయణ (77)'గా గుర్తించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం.. ఆయనకు తీవ్ర గుండెపోటు వచ్చిందని, ఈ కారణంగానే రద్దీగా ఉన్న క్యూలైన్‌లోనే తుది శ్వాస విడిచి ఉంటారని అధికారులు పేర్కొన్నారు. సత్యనారాయణ మరణం చేప ప్రసాదం పంపిణీ నిర్వాహకుల్లో, అలాగే క్యూలైన్‌లోని ఇతర భక్తుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఒక ఆశతో వచ్చిన భక్తుడు ఇలా ప్రాణాలు కోల్పోవడం శోచనీయం.

### చేప ప్రసాదం విశిష్టత..

బత్తిని గౌడ్ కుటుంబం తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ చేప ప్రసాదం పంపిణీ, శ్వాస సంబంధిత రుగ్మతలకు, ముఖ్యంగా ఆస్తమాకు ఒక సాంప్రదాయ చికిత్సగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రసాదాన్ని స్వీకరించడం ద్వారా రోగాల నుంచి ఉపశమనం లభిస్తుందని దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. నేడు ఉదయమే పంపిణీ ప్రారంభం కాగా.. రేపు (జూన్ 9) కూడా కొనసాగుతుంది. ఈ భారీ కార్యక్రమానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. భక్తుల రద్దీని నియంత్రించడానికి సుమారు 140 ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కేటాయించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నాయి.

ఇలాంటి భారీ జన సందోహం ఉండే ప్రదేశాల్లో, ప్రత్యేకించి సుదీర్ఘ క్యూలైన్లలో, వృద్ధులు, వికలాంగులు, చిన్నారులు, మరియు గర్భిణీ స్త్రీలు, మహిళలు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం. వృద్ధులు, వికలాంగులు ఒంటరిగా కాకుండా, తప్పనిసరిగా ఒక సహాయకుడితో వెళ్లాలని అధికారులు తెలిపారు. ప్రయాణానికి ముందు ప్రసాదం పంపిణీ సమయాలను, క్యూలైన్ల వివరాలను తెలుసుకుంటే మంచిది. వీలైనంత వరకు రద్దీ తక్కువగా ఉండే సమయాలను ఎంచుకోవాలని అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షం..



**హైదరాబాద్,జూన్08(కెరటం న్యూస్):** ఈ ఏడాది మన దేశ వాతావరణంలో వింత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు చాలా ముందుగానే వచ్చాయి. ప్రజెంట్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. రైతులు కూడా వ్యవసాయ పనుల్లో బిజీబిజీ అయిపోయారు. పలు జిల్లాల్లో వారం రోజుల క్రితమే పత్తిగింజలు పెట్టడం పూర్తి చేశారు. కొందరు నార్లు కూడా పోశారు. మరి కొంత మంది రైతులు పొలాలను ఇప్పుడే చదును చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే గత రెండు, మూడు రోజుల నుంచి మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో రైతులు కాస్త ఆందోళనకు గురవుతున్నారు. పత్తి గింజలు పెట్టి వారం గడుస్తున్నా.. మళ్లీ వర్షాలు పడడం లేదని వరుణ దేవుడి వైపు చూస్తున్నారు.

అయితే.. ఈ క్రమంలోనే హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. మరి కొన్ని నిమిషాల్లో.. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. ఆదిలాబాద్, జనగామ, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, భువనగిరి జిల్లాల్లో వర్షే పడే ఛాన్స్ ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అలాగే రానున్న మూడు రోజుల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు. అయితే రాబోయే రెండు, మూడు రోజులు ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, సూర్యాపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వివరించారు.

ఇక హైదరాబాద్ లో రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. భాగ్యనగరంలో వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి పలు జిల్లాల్లో అయితే ఉరుములు, మెరుపులో కూడిన వర్షాలు దంచికొడుతున్నాయి. కొన్ని జిల్లాల్లో పిడుగులు బీభత్సం సృష్టించడంతో.. కొంతమంది చనిపోయారు. అయితే రేపు, ఎల్లుండి రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది.

భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పొలాల వద్ద ఉన్నప్పుడు చెట్ల కింద నిలబడొద్దని చెబుతున్నారు. చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రాబోయే ఈ రెండు రోజులు అత్యవసరం అయితే తప్ప పొలాల వద్దకు రైతులు వెళ్లొద్దని అధికారులు చెబుతున్నారు.

# 'వేశ్యల రాజధాని' వ్యాఖ్యలపై పవన్ తీవ్ర ఆగ్రహం

**మహిళల్ని అవమానిస్తారా..?**



**న్యూస్ డెస్క్,08 జూన్ (కెరటం న్యూస్ ):** ఏపీ రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, ఆ చర్చను కొనసాగించిన సాక్షి టీవీ ఉద్యోగి కొమ్మినేని శ్రీనివాసరావుకి ఉచ్చు బిగిసేలా ఉంది. ఇప్పటికే మహిళా లోకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తుండగా.. పోలీసులకు పలు ఫిర్యాదులు కూడా అందాయి. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సహా పలువులు ఇతర నేతలు కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఆ వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. ఈమేరకు ఆయన ఓ ఘాటు ట్వీట్ వేశారు.

### అమరావతిపై విషం చిమ్ముతారా..?

ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు

ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశం అని మండిపడ్డారు పవన్ కల్యాణ్. అమరావతిపై కుట్రలు చేసినవారిపైనా, దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోడానికి వెనకాడదని అన్నారు పనవన్. అమరావతిపై నీఛమైన వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నట్టు చెప్పారు.

గౌతమ బుద్ధుడి ఆనవాళ్లు ఉన్న నేల అమరావతి అని, బౌద్ధం విలసిల్లిన నేల ఇదని గుర్తు చేశారు పవన్ కల్యాణ్. అలాంటి పవిత్రమైన ప్రాంతాన్ని వైసీపీ టీవీ ఛానెల్ ద్వారా వేశ్యల రాజధానిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల మహిళలల్ని వారు అవమానించారని చెప్పారు. అమరావతి ప్రాంత చారిత్రక ప్రాధాన్యాన్ని, ఆధ్యాత్మిక విశిష్టతను కూడా వారు అవహేళన చేసినట్లేనని అన్నారు.

### వ్యవస్థీకృత కుట్ర

విశ్లేషకుడు, జర్నలిస్టు ముసుగులో వారు చేసిన దారుణ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు పవన్ కల్యాణ్. ఈ విషయాన్ని ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగా విశ్లేషించాలని కోరారు. ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దని చెప్పారు. ఆ వ్యక్తి వ్యాఖ్యలకు తమ ఛానెల్ కు సంబంధం లేదని చెప్పడం మరింత బాధ్యతారాహిత్యం అని అన్నారు. ఆ వ్యాఖ్యల్ని టీవీ ఛానెల్ యాజమాన్యం ఖండించలేదని, కనీసం తప్పు అని కూడాచెప్పలేదని అది మరింత దారుణమైన విషయం అని విమర్శించారు పవన్.

మొత్తమ్మీద అమరావతిపై జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై వెంటనే అరెస్ట్ లు జరగలేదు కానీ.. ఆ ఇద్దరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో సాక్షి ఛానెల్ కూడా ఈ వ్యవహారానికి ముగింపు పలికేలా కనిపించడం లేదు. కనీసం క్షమాపణ కూడా కోరకపోవడం విశేషం. ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ ద్వారా తెలుస్తోంది. మాజీ సీఎం జగన్ పై కూడా ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెల్లుబుకుతున్నట్టు టీడీపీ వర్గాలంటున్నాయి. రాజధానిని ఉద్దేశపూర్వకంగా

# జూన్ 10 న బీసీ రిజర్వేషన్ సదస్సు తీన్మార్ మల్లన్న రాక



**ఖమ్మం బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్):** ఖానాపురం హవేలీ, పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ కరపత్ర ఆవిష్కరణ జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు. ఆకుల గాంధీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు. ముదిరాజ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్లు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు. రేపు జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గారితో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్కు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ దేవి, టీవీ రాజు, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్, పసుపులేటి నాసరయ్య, పెరుగు వెంకటరమణ యాదవ్, మట్టి ప్రసాద్, డక్కలి సురేష్ తదిరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ దశదినకర్మ లో పాల్గొన్న ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు



**రఘునాథ పాలెం,08 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం రఘునాథపాలెం మండలం , హిర్లపూడి గ్రామం వాస్తవులు వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పెద్దకర్మకు ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు . అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసి మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అకాల మరణం గిరిజన లంబాడి సామాజికవర్గానికి తీరని లోటు , జాతి హక్కుల కోసం ఉమ్మడి జిల్లాలో ఎంతో కృషి చేశారని , ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల పక్షాన నిరంతరం వాళ్ల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అలాంటి మహనీయుని కోల్పోవడం చాలా బాధాకరమని తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతులు నాయక్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లాలూ నాయక్ , కుషా నాయక్ , వైరా నియోజవర్గ ఇంచార్జ్ నాగేశ్వర నాయక్ , జిల్లా నాయకులు వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం




**హైదరాబాద్ బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్):** గోదావరి నదిలో ఆరుగురు విద్యార్థులు గల్లంతై ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాధకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లికి చెందిన విద్యార్థులు ఆరుగురు మేడిగడ్డ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గోదావరిలో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్, శివ మనోజ్, రక్షిత్, సాగర్, పండు, రాహూల్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ



**కల్లూరు,08 జూన్ (కెరటం న్యూస్):** ఆదివారం కల్లూరు లో జరిగిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ చేత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు . సుమారు 3000 నుండి 4000 మంది జిల్లా ఆర్యవైశ్యులు హాజరయ్యారు . ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశ్యులందరు కూడా నా మీద నమ్మకంతో ప్రేమతో ఏకగ్రీవంగా ఈ అధ్యక్ష పదవిని కట్టబెట్టారని వారందరికీ సభ సాక్షిగా కృతజ్ఞతలు తెలియజేశారు . అని అలాగే జిల్లాలోని ఆర్యవైశ్యులు రాజకీయంగా గాని సామాజికంగా గాని జిల్లాలో ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని వారందరికీ నా చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తానని ఇప్పటివరకు ఎంత ప్రేమాభిమానాలు అందించారో ఇక ముందు కూడా అదే అభిమానాలు ప్రేమ నాయందు అలాగే ఉంచాలని కోరారు . ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ పసుమర్తి చంద్రరావు ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా శక్తి కొలది జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడికి చేదోడు వాదోడుగా ఉండి జిల్లా అభివృద్ధిలో తన వంతు బాధ్యతను అందించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ లో మన జిల్లా ను ముందంజ లో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు . అలాగే నా మీద ఎంతో అభిమానంతో మా వెన్నంటి ఉన్న ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులకు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు . వీరితో పాటు ఇంకా ఈ పాలకవర్గంలో కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాల్వాయి వెంకటేశ్వరరావు , ప్రచార కార్యదర్శిగా కొప్పరపు బలరాం , వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ , డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులుగా నూకల వాసు , వీరవెల్లి రాజేష్ , ముఖ్య సమన్వయ కర్తగా చారుగుండ్ల వెంకట లక్ష్మి – నరసింహారావు , సహాయ కార్యదర్శులుగా పాల్వాయి సీతారామారావు , వనమా సత్యప్రసాద , మెంబర్ షిప్ ఛైర్మన్ గా పసుమర్తి గోపాలరావు , అధికార



ప్రతినిధిగా చలువాది నగేష్ కుమార్ , పళ్ళబోతు ప్రసాదరావు , యువజన విభాగం అధ్యక్షులుగా కొదుమూరు ఉమేష్ గుప్త , మహిళా విభాగం అధ్యక్షురాలుగా దోసపాటి సంధ్యారాణి , రాజకీయ విభాగం కమిటీ ఛైర్మన్గా రంగా హనుమంతరావు , సాంస్కృతిక విభాగం కమిటీ ఛైర్మన్గా నంబూరు సత్యనారాయణ , లీగల్ కమిటీ ఛైర్మన్గా కొత్త వెంకటేశ్వరరావు , విద్యా విభాగం కమిటీ ఛైర్మన్గా రాయల నాగేశ్వరరావు , వాణిజ్య విభాగం కమిటీ ఛైర్మన్గా గుండు ఉమామహేశ్వరరావు , చిరు వ్యాపార సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి రవి కుమార్ , వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా పబ్బతి ప్రదీప్ కుమార్ , క్రీడ విభాగం కమిటీ అధ్యక్షుడి గా కోన మణికంఠ , హెల్త్ అండ్ వెల్ఫేర్ విభాగం కమిటీ అధ్యక్షులుగా పసుమర్తి లక్ష్మణరావు , మీడియా విభాగం కమిటీ అధ్యక్షులుగా కొత్తూరు రమేష్ మరియు కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు.

# అలుపెరగని నేత బైరు హరినాథ్ బాబు



**ఖమ్మం రూరల్,08 జూన్ (కెరటం న్యూస్):** ఏడాది క్రితం వరకు ఆయన ఒక కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండడం ఆయన నైజం.పాలేరు నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో తిరిగి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకు కారణమయ్యాడు. మంత్రులతో అత్యంత సన్నిహిత్యం ఉన్న. సాధారణ కార్యకర్తగా ప్రజలతో మమేకం కావడం ఆయన వ్యక్తిత్వానికి మరింత నిదర్శనం. దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడు,బైరు హరినాథ్ బాబు. కొండంత పార్టీ అండ ఉన్నా. ఏనాడు, ఏ క్షణాన దర్పణం ప్రదర్శించని అసమాన వ్యక్తిగా. పదవులు ఉన్నా లేకున్నా పదిమందికి సాయం చేసే మంచి మంచి వ్యక్తిగా. పాలేరు నియోజకవర్గంలో ఆయన నిలిచారు. అన్నా అంటే నేనున్నాను అంటూ వచ్చే వ్యక్తిగా ఆయన నిరుపేదల గుండెల్లో దేవుడయ్యాడు. వివరాల్లోకి వెళితే ఏదులాపురం మున్సిపాలిటీ వెంకటగిరి గ్రామంలో ఉన్నటువంటి వ్యక్తి ఈరోజు మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. అయినా గాని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు బైరు హరినాథ్ బాబు స్థానిక నాయకులు అధికారులతో కలిసి వర్షంలో కూడా తడుస్తూ గొడుగులు వేసుకొని భూమి పూజ చేస్తు ప్రజల గుండెల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా నిలుస్తున్నాడు. ఈ కార్యక్రమంలో చిన్నబోయి వెంకటనారాయణ, కందుకూరు వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, అధికారులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆరున్నర గంటలు ఇరవైనాలుగు శుభకార్యాలు

**పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలను చుట్టేసిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి**

**ఆలయ విగ్రహా ప్రతిష్టా మహోత్సవాలకు హాజరు**

**వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం**



**పాలేరు / ఖమ్మం,08 జూన్ (కెరటం న్యూస్):** ఆదివారం ఉదయం సమయం తొమ్మిదిన్నర గంటలు పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం సీత్యా తండాలో అభయఅంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టకు హాజరు కార్యక్రమంతో ప్రారంభమైన తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పర్యటన అక్కడ నుంచి నిర్విరమంగా సుమారు ఆరున్నర గంటలపాటు పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో కొనసాగింది. పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన ఆలయ విగ్రహా ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. వివాహ వేడుకలకు హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పంచెకట్టు, ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను దీవించారు. ఇలా ఆదివారం రోజంతా ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాలకు హాజరవుతూ బిజీబిజీగా గడిపారు. పాలేరు



నియోజకవర్గంలోని కూసుమంచి మండలం బికారి తండా, సీత్యా తండా, నాయకన్ గూడెం, పాలేరు, చేగొమ్మ గ్రామాల్లో, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, పైనంపల్లి, గువ్వలగూడెం గ్రామాల్లో, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల, సత్యనారాయణ పురం, కరుణగిరి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెం, ఎఫ్ సీ ఐ గోదాం, ఖానాపురం, బల్లేపల్లి, శ్రీనగర్ కాలనీ, రాపర్తినగర్ , గోపాలపురం, మమత రోడ్ తదితర ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పుష్పగుచ్ఛాలు... మంగళ హారతులతో ఘనస్వాగతం.... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుంటున్న లబ్ధిదారుల వద్దకు... వివాహ వేడుకలు, ఇతర శుభకార్యక్రమాలు జరుపుకుంటున్న ఇండ్లకు, ఫంక్షన్ హాళ్లకు స్వయంగా మంత్రి పొంగులేటి సతీమణి విచ్చేయడంతో కార్యక్రమ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. పొంగులేటి సతీమణి మాధురి అడుగుపెట్టిన ప్రతీ చోట నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు... మంగళ హారతులు ఇచ్చి, శాలువాలు కప్పి సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయింది

**మదన్ లాల్ కు నివాళులర్పించిన బహుజన నాయకులు**



**ఖమ్మం టౌన్,08 జూన్ (కెరటం న్యూస్):** బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయిందని, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రునాయక్ అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో ఆదివారం జరిగిన మదన్ లాల్ సంస్మరణ సభకు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రు నాయక్ మాట్లాడుతూ.. ఎప్పుడు నవ్వుతూ.. అందరిని పలకరించే మదన్ అన్న బంజారా జాతి ప్రయోజనాల కోసం పనిచేశారని గుర్తు చేశారు. కింది స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని, ఆయన హఠాన్మరణం యావత్ బంజారా జాతికి తీరని లోటు అని భద్రు అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న నాయక్, వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి, బహుజన జేఏసీ కన్వీనర్ షేక్.నాజీమా, కో కన్వీనర్ నకరెకంటి సంజీవరావు, ఎల్ హెచ్ పీఎస్ నాయకులు వీరన్న నాయక్, రవీందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, రమేష్, నాగరాజు, వీరానారీమణుల నాయకురాళ్లు త్రివేణి, జ్యోతి, విజయ, భవాని, లక్ష్మీ, లత బహుజన జేఏసీ యూత్ అధ్యక్షుడు అఖీల్, సురేష్, నరేష్ నాయక్ తదితరులు మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించారు.





## మాగంటి గోపీనాథ్ కు మాజీ ఎంపీ నామ నివాళులు



హైదరాబాద్ బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్): జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరుకు గోపీనాథ్ తో ఉన్న సుధీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని ఆనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే మాగంటి అంత్యక్రియలకు ఎంపీ వద్దిరాజు హాజరు



హైదరాబాద్ బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమయాత్రలో పాల్గొని అంత్యక్రియలకు హాజరయ్యారు.మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్,ఫిల్మ్ నగర్ మీదుగా మహా ప్రస్థానం చేరుకుంది.ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులతో కలిసి గోపీనాథ్ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి ఘనంగా నివాళు లర్పించారు.స్వర్గీయ గోపీనాథ్ అంతిమయాత్రలో ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మల్లారెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, మాణిక్ రావులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మదన్ లాల్ మరణం గిరిజనులకు తీరని లోటు

### మదన్ లాల్ కు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకుల నివాళులు



ఖమ్మం టౌన్,08 జూన్ (కెరటం న్యూస్): రఘునాథపాలెం మండలం. హిర్లపూడి గ్రామం వైరా మాజీ ఎమ్మెల్యే. బానోత్. మదన్ లాల్. గారి పెద్దకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి నివాళి అర్పిస్తూ. తన కుమారుడు. యుగేందర్ నాయక్.ఐఏఎస్ . వాళ్ల కుటుంబ సభ్యులకు పరామర్శించి. ప్రగాఢ సానుభూతి తెలిపిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు. గూగుల్లో రాజేష్ నాయక్ వారు మాట్లాడుతూ. ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసి మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ గారు అకాల మరణం మరణం. గిరిజన లంబాడి సామాజివర్గానికి తీరని లోటు.జాతి హక్కుల కోసం. ఉమ్మడి జిల్లాలో కృషి చేశారు ప్రజా జీవితంలో ఎన్నో సేవలు అందిస్తూ. ప్రజల పక్షాన నిరంతరం వాళ్ల అభివృద్ధి కోసం కృషి చేసినారు. అలాంటి మహానుభావుల్ని. కూలిపోవటం తీరని లోటు అన్నారు. తన ఆత్మ శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు. పంతులు గారి నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్.దశరథ్ నాయక్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిలు. లాలూ నాయక్.కుషా నాయక్. వైరా నియోజవర్గ ఇంచార్జ్ నాగేశ్వర నాయక్. జిల్లా నాయకులు. వీరన్న నాయక్.

## తలసేమియా చిన్నారుల కోసం

# సంకల్పతో కలిసి నడుస్తాం



ఖమ్మం బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్): తలసేమియా చిన్నారుల బాదలను చెప్తుంటే విన్నామని, కాని వారిని చూస్తే మనుసు చలించిపోతుందని బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహారావు పాల్గొని చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన సమయంలో ఒక్కసారి సూది గుచ్చి రక్తం తీస్తుంటే ఎంతో బాదవేసిందని, రక్తదాతలు సూది గుచ్చించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. అదే రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు నెలకు రెండుమూడు సార్లు సూదులు గుచ్చించుకునేందుకు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో తనకు అర్థమవుతందన్నారు. ఆ భగవంతుడు తలసేమియా చిన్నారులకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఇక నుండి తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు సంకల్ప సంస్థతో కలిసి నడుస్తామని అన్నారు. చిన్నారుల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. చిన్నారుల్లో ఆనందం చూసేందుకు సంకల్ప సంస్థ పదవ తరగతి పాస్ అయిన వారిని విమానం ఎక్కిస్తుందని విన్నామని, ఈ సారి తమ బాలాజీ ఎస్టేట్ తరుపున 50 మంది తలసేమియా చిన్నారులను విమానం ఎక్కించి వారి సంతోషంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి గిరి సింహరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉండాలని అన్నారు. వ్యాధి వలన చిన్నారులకు వచ్చిన ప్రమాదం లేదని, ఆ వ్యాదిని తలుచుకొని బాదపడడం వలన త్వరగా అనారోగ్యాలకు పాలై జీవితాలను కోల్పోతారని అన్నారు. చిన్నారులు సాధారణ జీవితం గడిపేలా తల్లిదండ్రులు ప్రొత్సహించాలని సూచించారు. క్రమం తప్పకుండా రక్తం ఎక్కించుకుంటూ, మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్ భాస్కర్, వంశీకిరీటి, ఉపేందర్, మధు, ప్రముఖ మీడియా ప్రతినిధి అడప నాగేందర్, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేసిన డిప్యూటీ డైరెక్టర్ కస్తాల



ఖమ్మం బ్యూరో,08 జూన్ (కెరటం న్యూస్): షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా నందు నూతనంగా పోస్టింగ్ తీసుకొని, 30 రోజులు ట్రైనింగ్ పూర్తి చేసిన 18 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు ఈరోజు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కస్తాల సత్యనారాయణ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ,. విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని, అడ్మిషన్ పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందరూ స్థానికంగా నివాసం ఉంటూ, విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరమ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖలలో నూతనంగా జాయిన్ అయినా 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.





## కమలాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం



కమలాపూర్,08 జూన్ (కెరటం న్యూస్): హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలం కొత్తపల్లి, వంగపల్లి ,గూడూర్ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ,వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ ,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండవు చరణ్ పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి ,మార్కెట్ డైరెక్టర్ ఒరుసు తిరుపతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనైనది.. గత పది సంవత్సరాలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో చూసిన ఇందిరమ్మ ఇండ్లు, మళ్లీ రేవంత్ రెడ్డి పాలనలో చూస్తున్నామని లబ్ధిదారులు పండుగ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ఏళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు మొగిలయ్య, కొండ తిరుపతి, కొండపాక మనీష్ ,అబ్బరవేణి అనిల్ కుమార్, భాష బోయిన రమేష్, డాక్టర్ తాటికంటి రమేష్, మాటూరి ఎల్లమ్మ, పాకరాజు, గాలిబు నవీన్ ,గాలిబు శంకరు ,శివానందం తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన ఎలుక పెల్లి శ్రీధర్



వరంగల్,08 జూన్ (కెరటం న్యూస్): వరంగల్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్ ఎల్బీనగర్ అంబేద్కర్ కాలనికి చెందిన మంద క్రాంతి ఇటీవల అనారోగ్యంతో ఎంజీఎం ఆసుపత్రిలో మరణించారు. మంద క్రాంతి కుటుంబ సభ్యుల పరిస్థితిని గమనించినా సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో 50,కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు సామాజిక సేవ సంస్థ వ్యవస్థాపకులు ఎలుకపెల్లి శ్రీధర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవసభ్యులు, మొలుగురి సరిత, రేణుకుంట్ల జ్యోతి,రేణుకుంట్ల, స్పందన, తదితరులు పాల్గొనడం జరిగింది.